నేడు ప్రభుత్వ విప్ పర్యటన

పెగడపల్లి, జనవరి 29: మండలంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంగళవారం పర్యటించనున్నారు. ఐతుపల్లి, నందగిరి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు కొండయ్య, రాకేశ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రాములుగౌడ్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

31న టాలెంట్ టెస్ట్

మెట్‌పల్లి, జనవరి 29: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డివిజన్ స్థాయి రెండో ప్రతిభా పరీక్ష(టాలెంట్ టెస్ట్)ను ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పదో తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. జనరల్ నాలెడ్జ్, ఆర్థిమేటిక్, రీజినింగ్ విభాగాల్లో పరీక్ష ఉంటుందన్నారు.

బాల్య వివాహాన్ని గుర్తించిన అధికారులు

కోరుట్ల, జనవరి 29 : కోరుట్లలో చొప్పదండి మండలానికి చెందిన 26 ఏండ్ల యువకుడితో ఆదివారం ఓ బాలిక వివాహం జరిగినట్లు స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఐసీడీఎస్, రెవెన్యూ పోలీసు సిబ్బంది వివాహం జరిపించిన ఇంటికి వెళ్లారు. అప్పటికే నూతన దంపతులను అత్తారింటికి పంపినట్లు తెలుసుకున్నారు. సదరు బాలిక ఆధార్‌కార్డు ప్రకారం 2003లో జన్మించినట్లు ఉండగా అనుమానం వచ్చిన అధికారులు సోమవారం ఆమె చదువుకున్న పాఠశాలకు వెళ్లి ధ్రువపత్రాలు, రికార్డుల ఆధారంగా 14 ఏండ్లుగా గుర్తించి బాలిక వివాహంపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

క్రీడా పోటీలు

మెట్‌పల్లి, జనవరి 29: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో వార్షికోత్సవం సందర్భంగా సోమవారం విద్యార్థులకు సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్, రాజు, గంగాధర్ పాల్గొన్నారు.

'ఇంటర్' పరీక్షలపై ప్రత్యేక నజర్

ఇంటర్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించారు. ఇంటర్మీడియట్ శాఖ పరంగా ప్రత్యేక తరగతులు, ప్రశ్నల నిధి తయారు చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

- జగిత్యాల, జనవరి 29 (నమస్తే తెలంగాణ)

మల్యాల కాలేజీలో భోజనం చేస్తున్న విద్యార్థులు

- ఉత్తమ ఫలితాల సాధన కోసం చర్యలు
- ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు
- కొన్ని కాలేజీల్లో విద్యార్థులకు లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లు సొంతంగా మధ్యాహ్నభోజన ఏర్పాట్లు

జగిత్యాల జిల్లా పరిధిలో 74 కాలేజీలు

జగిత్యాల జిల్లా పరిధిలో అన్ని యాజమాన్యాల పరిధిలో 74 జూనియర్ కాలేజీలున్నాయి. ఇందులో 15 ప్రభుత్వ, 13 మోడల్ స్కూల్స్, 7 కేజీబీవీ, 2 రాష్ట్ర గురుకులాలు, 5 మైనార్టీ గురుకులాలు, 5 ఇతర గురుకులాలు, 23 ప్రైవేట్ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో చదువుతున్న 14,466 మంది ఈ ఏడాది పరీక్షలు రాయబోతున్నారు. మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో 5,949 మంది ఉండగా, వొకేషనల్ విభాగంలో 1,084 మంది ఉన్నారు. రెండో సంవత్సరం జనరల్ విభాగంలో 6,253 మంది, వొకేషనల్ విభాగంలో 1,180 మంది ఉన్నారు.

ఫలితాల మెరుగుపై దృష్టి

గతేడాది ఫస్టియర్‌లో జిల్లా నుంచి 6190 మంది పరీక్షలు రాస్తే 3,624 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో 58 శాతమే ఫలితాలు నమోదయ్యాయి. ఇక సెకండియర్‌లో 6,734 మంది పరీక్షలకు రాయగా 4,606 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 68 శాతం ఫలితాలు నమోదయ్యాయి. దీంతో గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులు కార్యచరణ రూపొందించారు. జిల్లాలోని ప్రైవేట్‌ను మినహాయిస్తే మిగిలిన 51 విద్యా సంస్థలన్నీ ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉన్నాయి. వీటిలో 10,794 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రభుత్వ కళాశాలల్లోనే మెజార్టీ విద్యార్థులు చదువుతున్న నేపథ్యంలో మెరుగైన ఫలితాల సాధనను చాలెంజింగ్ తీసుకున్నారు. ఈ మేరకు ప్రతి రోజూ ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీని కోసం ప్రిన్సిపాళ్లు టైం టేబుల్ రూపొందించారు. సంబంధిత సబ్జెక్ట్ లెక్చరర్లు పిల్లలకు అందుబాటులో ఉండి పర్యవేక్షించడంతోపాటు, పునరుశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే, సబ్జెక్ట్‌ల వారీగా ప్రశ్నల నిధిని రూపొందించి, వాటి సమాధానాల నోట్స్‌ను అందజేసి, పిల్లలతో ప్రాక్టీస్ చేయిస్తున్నారు. అలాగే బ్లూప్రింట్ నమునాలు, గత పరీక్షా పత్రాల్లోని ప్రశ్నలపై అవగాహన కల్పిస్తున్నారు. ఎలాగైనా 80 శాతానికి పైగా ఫలితాలను సాధించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

మధ్యాహ్న భోజనం, అల్పాహార ఏర్పాట్లు

జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు రెసిడెన్షియల్ కాకపోవడంతో ఇందులో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెద్ద సమస్యగా మారింది. ఉదయం వచ్చిన విద్యార్థులు సాయంత్రం వరకు ఉండాల్సి వస్తుండడంతో హాజరు శాతం తగ్గిపోయింది. ఈ తగ్గుదల ఇంటర్ ఫలితాలపై పడుతుండడంతో ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందజేయడంపై దృష్టి సారించారు. మల్యాల జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ, లెక్చరర్లు స్వయంగా డబ్బులు పెట్టుకొని జనవరి, ఫిబ్రవరి చివరి రోజు వరకు మధ్యాహ్న భోజనం అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మల్యాల తదుపరి బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లెక్చరర్లు సైతం మధ్యాహ్న భోజన వసతి కల్పించారు. సారంగాపూర్, గొల్లపల్లి జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. గ్రామస్తులు సాయం అందించేందుకు ముందుకు వచ్చిన చోట వారి సహకారంతో, లేని చోట లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లు సొంత డబ్బులతో మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందజేస్తుండటం విశేషం.

వందశాతం ఫలితాలే లక్ష్యం

వంద శాతం ఫలితాలు సాధించాలన్నదే మా ఆశయం. మల్యాల జూనియర్ కాలేజీ సుదీర్ఘ చరిత్ర కలిగిన పూర్వ కాలేజీ. ఇక్కడ ఎప్పుడూ మెరుగైన ఫలితాలు వచ్చాయి. గతేడాది సైతం మంచి ఫలితాలు వచ్చాయి. ఈ ఏడాది వంద శాతం ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. విద్యార్థులు గ్రామాల నుంచి బస్సులు, సైకిళ్లపై వస్తుంటరు. అయితే, ఉదయమే వస్తుండటంతో భోజనం చేసీ చేయక వచ్చేవారే అధికం. దీంతో మధ్యాహ్నం భోజనం కోసం వెళ్లిన విద్యార్థులు మళ్లీ రారు. ఇది ఫలితాలపై ప్రభావం చూపుతుంది. అందుకే కాలేజీలోనే మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించాం. దాతలను అడిగే కంటే ముందు మేమే ఒక అడుగు ముందుకు వేసి సొంతంగా డబ్బులు వేసుకొని భోజన కార్యక్రమం చేపట్టాం. దీంతో అటెండెన్స్ తగ్గడం లేదు. ఇది ఒక సానుకూల సంకేతం. ఇక పిల్లలకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

- మోతె శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ మల్యాల, జూనియర్ కాలేజీ

విద్యార్థుల విజయమే మాకు ఆనందం

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడమే మాకు ముఖ్యం. కాలేజీలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. ఇప్పటికే అన్ని చర్యలూ తీసుకున్నాం. సెలబస్‌లు పూర్తి చేశాం. స్లిప్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నాం. త్రైమాసిక, షాణ్మాసిక పరీక్షలు నిర్వహించాం. ముఖ్యమైన ప్రశ్నలతో ప్రశ్నల నిధిని ఇచ్చాం. స్వల్పకాలిక ప్రశ్నలకు సంబంధించి జవాబులు ప్రాక్టీస్ చేయిస్తున్నాం. త్వరలోనే ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహిస్తాం. పిల్లల కోసం లెక్చరర్లందరం డబ్బులు వేసుకొని మధ్యాహ్న భోజనం అందజేస్తున్నాం. పిల్లల విజయమే మాకు ఆనందం.

- అత్తినేని శ్రీనివాస్, కామర్స్ జూనియర్ లెక్చరర్, మల్యాల ప్రభుత్వ కాలేజీ

ధర్మపురి: ఆరెపల్లిలో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ప్రభుత్వ విప్ అడ్లూరి
- ఆరెపల్లి, బూరుగుపల్లిలో జీపీ భవనాలు ప్రారంభం

ధర్మపురి/ధర్మపురి రూరల్, జనవరి 29: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ధర్మపురి మండలం ఆరెపల్లి, బూరుగుపల్లిలో నూతనంగా నిర్మించిన జీపీ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ఆరెపెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, సుముక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

గొల్లపల్లి, జనవరి 29 : ఇప్రాజ్‌పల్లిలో మన ఊరు మన బడి నిధులతో పాఠశాల భవనం, గ్రామ పంచాయతీ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. అలాగే గొల్లపల్లి కూరగాయల మార్కెట్ భవనానికి శంకుస్థాపన చేశారు. దమ్మన్నపేట, దట్నూర్ గ్రామాల్లో నూతన జీపీ భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, సర్పంచులు చిర్ర గంగాధర్, రేవెళ్లి సత్యనారాయణ, అనసూర్య, పావని, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిషాంత్ రెడ్డి, నాయకులు వెంకటేశం, తిరుపతి రెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభంపై కమిటీ

మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

సభ్యుడిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జనవరి 29 : నిజాం చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై సిఫారసులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం కమిటీ ఏర్పాటు చేసింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చైర్మన్‌గా 10మందితో కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కో-చైర్మన్‌గా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సభ్యులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి, బోధన్, మెదక్ ఎమ్మెల్యేలు పీ సుదర్శన్‌రెడ్డి, రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, వ్యవసాయ శాఖ సెక్రెటరీ, నిజాం షుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్, కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్‌ను నియమించింది.

చెరుకు రైతుల బాగోగులను చూస్తాం

చెరుకు రైతుల బాగోగులను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం రాత్రి జగిత్యాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఖాయిలా పడ్డ పరిశ్రమలను పునః ప్రారంభం చేయడానికి కేంద్రం నుంచి వెసులుబాటు చేయసుకునే అవకాశం ఉందని తెలిపారు. కమిటీ వేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ప్రాంతం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు 100 రోజులు చెప్పామని, రెండు గారంటీలను అమలు చేశామన్నారు. ఈ సమావేశంలో జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పలువురి చేరిక.. వినతిపత్రం అందజేత

జగిత్యాల, జనవరి 29 : పొరండ్లలోని ఎస్సీ కాలనీ యువకులు సర్పంచ్ సంధ్యాశ్రీ నివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, బాధ్యులు పాల్గొన్నారు.

రాజేశ్వర్‌రావుపేట జడ్పీహెచ్ఎస్‌లో విచారణ

మెట్‌పల్లి రూరల్, జనవరి 29: రాజేశ్వర్ రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో భీమయ్య సోమవారం విచారణ జరిపారు. వేసవి సెలవుల్లో విధులకు హాజరు కాకుండానే హెచ్ఎం యుగంధర్ ఆర్జిత సెలవు(ఈఎల్) తీసుకున్నారని గ్రామస్తులు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈమేరకు పూర్వ విద్యార్థులు, గ్రామస్తులను విచారించి లిఖితపూర్వకంగా నివేదిక తీసుకున్నారు. సంబంధిత నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఎంఈవో తెలిపారు.

అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపిక

రాయికల్, జనవరి 29 : కిష్టంపేటకు చెందిన దళిత ఉద్యమ కారుడు, ఎస్సీ, ఎస్టీ వార్డు మెంబర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాన గోపి డా. బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు -2024కు ఎంపికైనట్లు అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ , బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపికైన పత్రాన్ని గోపికి సంస్థ చైర్మన్ అందజేశారు. ఫిబ్రవరి 11న ఆంధ్ర ప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా డా. బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందజేయనున్నట్లు నల్లా రాధాకృష్ణ వెల్లడించారు.

ఇసుక నిల్వలు సీజ్

మెట్‌పల్లి రూరల్, జనవరి 29: రామలచ్చక్కపేట వరదకాలువ పక్కన నిల్వ ఉన్న సుమారు వెయ్యి ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను పోలీసులు, రెవెన్యూ అధికారులు సోమవారం సీజ్ చేశారు. గతంలో వరదకాల కారణంగా రామలచ్చక్కపేటలో కోతకు గురైన వరదకాలువలోకి పంట పొలాలు, ఒర్రె నుంచి వరద రావడంతో ఇసుక మేటలు వేసింది. సంబంధిత ప్రాంతంలో రైతులకు చెందిన వ్యవసాయ మోటర్లు ఇసుకలో మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో రైతులు వరదకాలువలోని ఇసుకను తీసి కాలువ పక్కన డంప్ చేశారు. మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి, డీటీ రాజ్‌మహ్మద్ సంబంధిత ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నిధులను రికవరీ చేయాలి

సారంగాపూర్, జనవరి 29: గ్రామ పంచాయతీ నుంచి వైకుంఠధామం నిర్మాణం కోసం ఒక సారి రూ. 2లక్షలు, మరోక సారి రూ. 80వేలు సర్పంచ్ తీసుకున్నారని, ఆ నిధులు రికవరీ చేయాలని కోరుతూ వార్డు మెంబర్లు సత్యనారాయణ, రవి జిల్లా పంచాయతీ అధికారికి సోమవారం వినతి ప్రతం సమర్పించారు. వైకుంఠధామం నిర్మాణానికి జీపీ నుంచి 2020లో రూ. 2.89 లక్షలు తీసుకున్నారని, బిల్లు వచ్చినప్పటికీ తీసుకున్న డబ్బులను గ్రామ పంచాయతీకి జమ చేయడం లేదని ఆరోపించారు.

వరి పంటల పరిశీలన

మల్లాపూర్, జనవరి 29: వాల్గొండ, పాతదాంరాజ్‌పల్లి గ్రామాల్లోని వరిపంటలను సోమవారం ఏవో లావణ్య పరిశీలించారు. పంటలకు కాండం తొలుచు పురుగు రోగం ఉధృతి అధికంగా ఉందని, దీనికి కార్బోఫ్యూరన్, పిప్రోనిల్ 600 గ్రాముల గుళికలను వేయాలని రైతులకు సూచించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఇక్కడ ఏఈవో వంశీ ఉన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి

కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

ప్రజావాణిలో మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన అదనపు కలెక్టర్లు

జగిత్యాల, జనవరి 29 : 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ప్రజావాణి అనంతరం నేషనల్ డివార్మింగ్ డే సందర్భంగా జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 12న పిల్లలకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారని, ఈ రోజు ఎవరైనా పిల్లలు హాజరు కానివారు ఉంటే వారికి ఫిబ్రవరి 19 రోజున వేయించడం జరుగుతుందన్నారు. అందరికీ ఈ మాత్ర అందించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్ర పిల్లలకు మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత మాత్రమే ఇవ్వాలని ఖాళీ కడుపుతో వేసుకుంటే వాంతులయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యాలయాల్లో డిస్ప్లే చేయాలని పేర్కొన్నారు. దీనిపై మీడియాలో అవగాహన కల్పించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లత, దివాకర, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు ఏర్పాట్లు చేయాలి

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాలన్ని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృతలోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి వెళ్లే విధంగా బస్సులు వేయించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. సెంటర్ వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

ప్రజావాణికి 46 ఫిర్యాదులు

కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 46 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుంచి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు లత, దివాకరతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు ప్రజావాణి ఇన్ని రోజులు నిర్వహించలేదన్నారు. తెలిపారు. కార్యక్రమంలో కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు పాల్గొన్నారు.

విలాయతాబాద్‌లో జీపీ భవనం ప్రారంభం

మేడిపల్లి, జనవరి 29 : విలాయతాబాద్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, సర్పంచులు , నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

NAME OF CHANGE

★Venisetti Ramesh S/o Anjaneyulu H.No. 20-224, Vidyanagar, Huzurabad Town & Mandal, Karimnagar Dist, TS, my surname was Changed as Venishetti Ramesh S/o Anjaneyulu As per Aadhar Card.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గడువు లోగా సీఎంఆర్ చెల్లించాలి

జగిత్యాల, జనవరి 29 : గడువులోగా ప్రభుత్వానికి సీఎంఆర్ చెల్లించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయంలో 2022-23కు సంబంధించిన సీఎంఆర్ చెల్లింపులపై బాయిల్డ్ రైస్‌మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రా, బాయిల్డ్ రైస్‌మిల్లర్లు ఈ నెలాఖరులోగా బకాయిలు చెల్లించాలన్నారు. ఎఫ్‌సీఐ అధికారులు సీఎంఆర్ గోడౌన్‌లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో టెండర్లు

సారంగాపూర్, జనవరి29: పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఆలయ అధికారులు టెండర్లు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మెస్ నిర్వహణ, పూజా సామగ్రి కొనుగోలు గురించి లోయెస్ట్ కొటేషన్స్ స్వీకరించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. కొబ్బరి కాయలు, బెల్లం, పూజా సామగ్రి, పూలు, పండ్లు, ఆటబొమ్మలు, గాజులు అమ్ముకునే హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలానికి ఎవరూ రానందున వాయిదా వేసినట్లు పేర్కొన్నా రు. కార్యక్రమంలో ఎంపీపీ కోల జమునాశ్రీనివాస్, సర్పంచులు రాజన్న, జమున, విండో చైర్మన్ మల్లారెడ్డి, ఆలయ ఈవో అనూష, ట్రస్ట్ ఫౌండర్ శంకరయ్య పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

మల్యాల, జనవరి 29 : కొండగట్టు దిగువన వన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను మల్యాల ఎస్ఐ తీగల అశోక్ సోమవారం ప్రారంభించగా, డాక్టర్ మహేశ్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నిర్వాహకులు కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, నాయకులు ఆదిరెడ్డి, ఆనందరె డ్డి, శ్రీనివాస్‌గౌడ్, సతీశ్‌రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన

- మౌలిక వసతులు కల్పించాలని వినతి
- ఐదు రోజులుగా కరెంట్ కట్
- చీకట్లోనే మగ్గుతున్న లబ్ధిదారులు

కలెక్టరేట్ ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు

జగిత్యాల, జనవరి 29 : మౌలిక వసతలు కల్పించాలని కోరుతూ డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు కలెక్టరేట్ ఆవరణలో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు నెలలుగా ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లలో ఉంటున్నామన్నారు. ఇప్పుడు అధికారులు వచ్చి ఖాళీ చేయమంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ కనీసం తాగడానికి నీరు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. ఐదు రోజులుగా కరెంట్ కట్ చేయడంతో చీకట్లోనే మగ్గుతున్నామని తెలిపారు. ఇదేంటని అడిగితే ఇందిరమ్మ ఇండ్లకు మాత్రమే 200 యూనిట్ల లోపు కరెంట్ ఫ్రీ అని, కేసీఆర్ ఇచ్చిన ఇండ్లకు వర్తించదని అధికారులు చెబుతున్నట్లు వాపోయారు. ఉన్న